

# నవభూమి

తెలంగాణ

అనుబంధం

05 మార్చి ,2025 బుధవారం పేజిలు:4

www.epaper.navabhoomi.in


# మహిళలకు శుభవార్త

- మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి మహిళలకు గుడ్‌న్యూస్
- తెలంగాణ మహిళా సమాఖ్యలకు అద్దె బస్సులు..తొలి విడత 150 బస్సులు





**హైదరాబాద్, మార్చి 4,(నవభూమి న్యూస్):**కొత్త రేషన్ కార్డుల జారీకి ముహూర్తం ఖరారు రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న తెలంగాణ వాసులకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఉగాది నాటి నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని ప్రకటించింది. ఆ క్రమంలో కొత్త రేషన్ కార్డు నమూనాను సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం ఫైనల్ చేశారు. లేత నీలి రంగులో ఈ కొత్త రేషన్ కార్డును తయారు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. అలాగే రేషన్ కార్డుపై సీఎం రేవంత్ రెడ్డితోపాటు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటోలు ఉండే విధంగా రేషన్ కార్డు నమూనాని ఖరారు చేశారు. ఇక రేషన్ కార్డుపై ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు ఇప్పటికే రేషన్ కార్డులు ఉన్న వారికి కూడా కొత్త కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం రాష్ట్రంలో 80 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. వారందరికీ కూడా కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని సీఎం రేవంత్ ప్రభుత్వం ఆదేశించారు.

**మహిళలకు గుడ్ న్యూస్ చెప్పిన రేవంత్ సర్కార్**

అంతర్జాతీయ మహిళ దినోత్సవం మరికొద్ది రోజుల్లో రానుంది. అలాంటి వేళ తెలంగాణ మహిళ సమాఖ్యలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. మహిళా సంఘాలకు స్వయం ఉపాధిలో భాగంగా ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మంగళవారం అందుకు సంబంధించిన జీవోను రేవంత్ సర్కార్ జారీ చేసింది. తొలి విడతలో 150 మహిళా సమాఖ్యలకు 150 ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయించనున్నారు. ప్రతి నెల ఒక్కో బస్సుకు అద్దె కింద రూ. 77,220 చెల్లించనుంది. ఇక బస్సుల కొనుగోలు కోసం మహిళా సంఘాలకు బ్యాంకు గ్యారంటీ సైతం ప్రభుత్వం ఇవ్వనుంది. దీంతో దేశంలోనే తొలిసారిగా మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సులను నడపనున్నాయి. మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం. ఆ రోజు సికింద్రాబాద్‌లోని పరేడ్ మైదానంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్ మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్ని.. ఈ బస్సులను ప్రారంభించనున్నారు. ఆ తర్వాత మిగిలిన మండల సమాఖ్యలకు 450 ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయించనున్నారు.

మరోవైపు సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన అనంతరం.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేరిట మహాలక్ష్మీ పథకాన్ని చేపట్టారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణిస్తుర్రు. అయితే ఈ పథకం వల్ల రాష్ట్రంలోని మహిళలు.. ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. ఇక అంతకుముందు కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఉచిత బస్సు ప్రయాణాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అక్కడ సైతం ఆ పార్టీ అధికారంలోకి రావడంతో.. తెలంగాణలో సైతం తమ పార్టీ అధికారంలోకి వస్తే.. ఈ పథకాన్ని అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. దీంతో తెలంగాణ ఓటరు సైతం కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. ఆ పార్టీ అధికారంలోకి రావడంతో.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ హామీని అమలు చేస్తోంది. దీంతో మహిళా సంఘాలకు స్వయం ఉపాధిలో భాగంగా ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయించడం.. తెలంగాణ మహిళలకు మరో గుడ్ న్యూస్ అనే అభిప్రాయం సర్వత్ర వినిపిస్తోంది.

రెండో రోజు ఢిల్లీలో సీఎం రేవంత్ ఎవరెవరిని కలిశారంటే

**న్యూఢిల్లీ:** ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీతో సీఎం, మంత్రి సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై కేంద్రమంత్రి చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. 2014-15 సంవత్సరానికి సంబంధించి సేకరించిన ధాన్యం బకాయిలు రూ.1,468.94 కోట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రికి వినతి చేశారు. ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద సరఫరా చేసిన బియ్యానికి సంబంధించిన బకాయిలు రూ. 343.27 కోట్లు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఎంఆర్ డెలివరి గడువును పొడిగించాలని కేంద్ర మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు.

కాగా.. గత పదేళ్లుగా తెలంగాణలో ఎక్కడా కూడా రేషన్ కార్డు అమలుకాలేదని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు రేషన్ కార్డులను ఇచ్చేందుకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానే రేషన్ కార్డుల ప్రక్రియను కూడా ముమ్మరం చేశారు. రేషన్ కార్డుల కోటా కింద రాష్ట్ర పౌరసరఫరాల శాఖకు ధాన్యం, సబ్సిడీని కేంద్రం ఇవ్వాల్సి ఉంటుంది. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ధాన్యం సేకరణ పెద్ద ఎత్తున జరిగింది. దాదాపు 66.76లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఈ నేపథ్యంలో ధాన్యం ప్రెక్యూర్‌కు సంబంధించి కేంద్రం తన వాటాను కొనుగోలు చేయాలని, అలాగే పౌరసరఫరాల శాఖకు సంబంధించి గతంలో పెండింగ్‌లో ఉన్న నిధులతో పాటు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన నిధులపై కూడా కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీ దృష్టికి సీఎం తీసుకెళ్లారు. దేశంలో ధాన్యం సేకరణలో పంజాబ్ మొదటి స్థానంలో ఉండగా, రెండో స్థానంలో హర్యానా, మూడో స్థానంలో తెలంగాణ ఉంది. ఇన్ని లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడమే కాకుండా.. సన్న బియ్యానికి రూ.500 బోనస్‌ను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. గతంలో కంటే కూడా ఈ ఏడాది ఎక్కువగా ధాన్యం సేకరణ జరిగింది. కాళేశ్వరం నుంచి నీళ్లు ఇవ్వకపోయిప్పటికీ లక్షల హెక్టార్లలో పంటను పండించి రూ.500 సబ్సిడీతో పంటను కొనుగోలు చేసింది. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉగాది నుంచి రేషన్ సరఫరా ద్వారా సన్న బియ్యాన్ని ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో కేంద్ర పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన నిధులను తెలంగాణకు వెంటనే మంజూరు చేయాల్సిందిగా కేంద్రమంత్రిని ముఖ్యమంత్రి రేవంత్ కోరారు. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు ఆ శాఖకు సంబంధించిన ఇతర అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

నిన్న(సోమవారం) తొలిరోజు కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సుదీర్ఘంగా చర్చలు జరిపారు సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్. దాదాపు దాదాపు గంట పాటు వీరి సమావేశం కొనసాగింది. తెలంగాణ రాష్ట్రంలో పలు నీటి ప్రాజెక్టులపై ప్రధానంగా ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పర్యావరణ అనుమతులు, ఇతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈరోజు కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీతో భేటీ అయిన సీఎం రేవంత్, ఉత్తమ్.. ఈరోజు సాయంత్రం ఢిల్లీ పర్యటనను ముగించుకుని హైదరాబాద్‌కు రానున్నారు.

# భవన్స్ కళాశాల తీరుపై
# హైకోర్టు కన్నెర్ర

- హాల్ టికెట్ ఇవ్వక పోవడం చట్ట విరుద్ధం




**కాప్రా,మార్చి 4,(నవభూమి న్యూస్):** ఇంటర్మీడియట్ పరీక్షలకు హాల్ టికెట్ ఇవ్వకుండా విద్యార్థిని వేధిస్తున్న సైనిక్ పురి భవన్స్ శ్రీ అరబిందో జూనియర్ కాలేజీ పై మంగళవారం హైకోర్టు కన్నెర్ర చేసింది. బదిలీ ధ్రువీకరణ పత్రం లేదనే సాకుతో హాల్ టికెట్ ఇవ్వక పోవడం చట్ట విరుద్ధమని కోర్టు వ్యాఖ్యానించింది. తక్షణం హాల్ టిక్కెట్ ఇవ్వాల్సిందిగా కాలేజ్ ప్రిన్సిపాల్ ను ఆదేశించింది. విద్యార్థిని పరీక్షా ఫలితాలు వెలువరించకుండా సీల్డ్ కవర్ లో కోర్టుకు ఇవ్వాలని ఇంటర్మీడియట్ బోర్డును కోర్టు ఆదేశించింది. విద్యార్థి తరుపున హైకోర్టులో ఉచితంగా వాదనలు వినిపించిన న్యాయవాది సుంకర నరేష్ కు విద్యార్థిని కృతజ్ఞతలు తెలిపింది. వివరాల్లోకి వెళితే కాప్రా కమలానగర్ కు చెందిన మైసగోని శ్రీనిధి ఈసిఐఎల్ లోని ఎస్ ఆర్ డిజి స్కూల్ లో గత సంవత్సరం పదవ తరగతి చదివింది. సదరు యాజమాన్యం ఫీజు చెల్లించలేదనే నెపంతో సదరు విద్యార్థినికి ట్రాన్స్ ఫర్ సర్టిఫికెట్ ఇవ్వకుండా వేధించారు. ఈ విషయమై న్యాయవాది సుంకర నరేష్ ను ఆశ్రయించగా హైకోర్టులో కేసు వేసారు. హైకోర్టు పరిధిలోని ఈ అంశంపై ట్రాన్స్ ఫర్ సర్టిఫికెట్ తో సంబంధం లేకుండా సైనిక్ పురి లోని భవన్స్, శ్రీ అరబిందో జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ లో విద్యార్థిని జాయిన్ అయ్యింది. బుధవారం నుండి పరీక్షలు ప్రారంభమవుతుండగా కాలేజీ ప్రిన్సిపాల్ ట్రాన్స్ ఫర్ సర్టిఫికెట్ ఇవ్వలేదన్న కారణంతో హాల్ టికెట్ నిరాకరించింది. విద్యార్థిని జీవితాన్ని దృష్టిలో పెట్టుకుని న్యాయవాది సుంకర నరేష్ మంగళవారం ఈ విషయాన్ని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి దృష్టికి లంచ్ మోషన్ రూపంలో తీసుకెళ్లి వాదనలు వినిపించారు. హైకోర్టు తక్షణమే విద్యార్థినికి హాల్ టికెట్ ఇచ్చి పరీక్షలకు సజావుగా హాజరయ్యాయేలా చూడాలని కాలేజీ ప్రిన్సిపాల్ ను ఆదేశించింది. ఆ విద్యార్థిని పరీక్షా ఫలితాలు సీల్డ్ కవర్ లో కోర్టుకు సమర్పించాలని ఆదేశించింది. ఈ కేసును ప్రత్యేకంగా చూడాలని తీర్పునిచ్చింది. తదుపరి విచారణకు కాలేజీ యాజమాన్యం హాజరవ్వాలని ఉత్తర్వులు జారీ చేసింది. విద్యార్థిని కుటుంబం సుంకర నరేష్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రముఖసింగర్ కల్పన
# ఆత్మహత్యాయత్నం

**హైదరాబాద్ నిజాంపేటలో ఉంటున్న సింగర్ కల్పన**

**నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నం**

**తలుపులు బద్దలు కొట్టి కాపాడిన పోలీసులు**

**కుత్బుల్లాపూర్ - మార్చి 4:(నవభూమి ప్రతినిధి)** ప్రముఖ సినీ గాయని, డబ్బింగ్ ఆర్టిస్ట్ కల్పన ఆత్మహత్యాయత్నం చేశారు. కల్పన నిద్రమాత్రలు మింగి బలవన్మరణానికి యత్నించారు. కల్పన హైదరాబాదులోని నిజాంపేటలో నివసిస్తున్నారు. ఆమె నిద్రమాత్రలు మింగి తన ఫ్లాట్ లో అపస్మారక స్థితిలో ఉన్నట్టు సమాచారం అందుకున్న కేపీహెచ్ బీ పోలీసులు వెంటనే స్పందించారు. కల్పన ఇంటి తలుపులు బద్దలు కొట్టి ఆమెను కాపాడారు. కల్పన ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమె ఆత్మహత్యకు యత్నించడానికి గల కారణాలు ఏంటనేది తెలియాల్సి ఉంది.





## ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి

### సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి



**వీపనగండ్ల, మార్చి 5 నవభూమి-** సిపిఎం గోపాల్ దీన్నే గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి మాట్లాడుతూ,,, గ్రామంలో రోడ్లు, డ్రైనేజ్ సమస్య ఉన్నాయి.గ్రామానికి ఒక్క బస్సు మాత్రమే వస్తుంది. మండల కేంద్రానికి ఉదయం వివిధ పనుల కోసం వెళ్లాలంటే బస్సు సౌకర్యం లేక ప్రజలు ఆందోళన చెందుతున్నారు అని అన్నారు. గ్రామానికి అదనంగా బస్సు సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలలో ప్రతి రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామన్నారు, ఇప్పటికి 40% రైతులకు రుణమాఫీ చేశారని, రైతు భరోసా మూడు ఎకరాలు ఉన్న రైతులకు తప్ప ఇంకా చాలామంది రైతులకు రైతు భరోసా అందలేదు అన్నారు. వృద్ధులకు పింఛన్లు పెంచి ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఇవ్వలేదని గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇండ్లు ఇప్పటివరకు ఊసే లేదు, ప్రతి మహిళకు 2500 రూపాయలు చేయడం లేదని అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వాగ్దానం చేసిన హామీలు వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ నాయకులు శేఖర్ రెడ్డి, వెంకటయ్య, రాముడు, రంగస్వామి గౌడ్, కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.

## టీబి 100 రోజుల నివారణ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది విధిగా పాల్గొనాలి : డాక్టర్ రాజశేఖర్



**వీపనగండ్ల, మార్చి 5 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రంలోని సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిషన్ మధుమేహ,టీ బి 100 రోజుల నివారణ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నారని తెలిపారు.మధుమేహ, టీబి 100 రోజుల కార్యక్రమంలో మండల పరిధిలోని ఆశా కార్యకర్తలు, ఆయుష్ వైద్యులు, ఏఎన్ఎం ఆసుపత్రి సిబ్బంది సకాలంలో ఆయా గ్రామాలలో పాల్గొని ప్రజలకు వివరించాలని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా సిబ్బంది ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. ఆశా కార్యకర్తలు నెలవారి లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు. ఎన్సిడి స్క్రీనింగ్, ప్రభుత్వాసుపత్రిలో ప్రసవాలను పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో వైద్యులు హేమ వర్ధన్,శ్వేత,కరుణా శ్రీ, కళమ్మ, విజయకుమారి సూపర్వైజర్స్, ఏఎన్ఎం సిబ్బంది,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## విద్యతోనే జ్ఞాన సముపార్జన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి

**కొత్తగూడెం మార్చి 4 నవభూమి ప్రతినిధి:** విద్యతో జ్ఞాన సముపార్జన చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి మంగళవారం సింగరేణి ఉమెన్స్ జూనియర్ హాస్టల్ రామవరంలో జరిగిన న్యాయ అవగాహన కార్యక్రమంలో పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## పలు గ్రామాల్లో నర్సరీలను పారిశుధ్య పనులను పరిశీలించిన ఎంపీడీవో







**పరిగి,మార్చి 4 (నవభూమి )** పరిగి మండల పరిధిలోని సోండేపూరు, రంగంపల్లి, రూప్ ఖాన్ పెట్, గ్రామపంచాయతీలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంఎ కరీం సందర్శించారు. దీనిలో భాగంగా ఆయా గ్రామాలలో నర్సరీలను, పారిశుధ్యం పనులను పరిశీలించి,అంగన్వాడి సెంటర్ల రికార్డులను తనకీ చేశారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రూప్ ఖాన్ పెట్ లో జిహెచ్ఎం,ఉపాధ్యాయులు, విద్యార్థుల తోటి మధ్యాహ్న భోజనం చేసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం విద్యార్థుల సంఖ్య 134 గాను 113 విద్యార్థులు హాజరు కాగా 21 విద్యార్థులు హాజరుకాలేరని పేర్కొన్నారు. అన్ని గ్రామాలలో నర్సరీలకు షెడ్ నెట్ ఏర్పాటు చేసి, నర్సరీలో షిఫ్టింగ్ గ్రేడింగ్ చేసి ఉండాలని మరియు ప్రతిరోజు వాటరింగ్ జరుగుతుండాలని పంచాయతీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్ లకు, వన సేవకులకు, ప్రతిరోజు గ్రామంలో అందుబాటులో ఉండి ఉపాధి హామీ యొక్క పనులను వేగవంతం చేయాలని సూచించారు. పరిగి మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో కలిపి 1319 లేబర్ అనగా ఆవరేజ్ గా 35 మంది కూలీలు పనిచేయడం జరుగుతుందని, మన జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ప్రతి గ్రామంలో 50 నుండి 100 మంది కూలీలు తప్పకుండా పనిచేయవలని సూచించడం జరిగింది.కూలీలకు ఓ ఆర్ ఎస్ పాకెట్లు అందుబాటులో ఉండాలని సంబంధిత ఏఎన్ఎం గార్లకు సూచించారు. ఎండ తీవ్రత ఉన్నందుకు ఉదయమే పనులను పూర్తి చేయాలని తెలియజేశారు. గ్రామాలలో ఎక్కడైనా నీటి ఇబ్బందులు ఉన్నప్పుడు వెంటనే తగిన చర్యలు తీసుకొని అట్టి పనిని పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు తెలియజేశారు. త్రాగునీటి సరఫరా మరియు మిషన్ భగీరథ పనులకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే అట్టి సంబంధిత మండల ఇంజనీర్లకు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో,జిహెచ్ఎం ఆర్ బాలయ్య,దశరథ,కే ఆనందరావు,రాములు,ఎం సునీత ఉపాధ్యాయులు, వెంకటగిరి,రామచంద్రయ్య గౌడ్, సంతోష,పంచాయతీ కార్యదర్శులు,అంగన్వాడి టీచర్లు, ఉపాధి హామీ సిబ్బంది,గ్రామ పంచాయతీల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రాఘవేంద్ర లిటిల్ హాన్స్ హైస్కూల్ పాఠశాలలో ఘనంగా జాతీయ విజ్ఞాన ప్రదర్శన





**జన్నారం, నవభూమి :-** మండల కేంద్రంలో రాఘవేంద్ర లిటిల్ హన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో మంగళవారం జాతీయ విజ్ఞాన ప్రదర్శన ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాలలో వివిధ తరగతులకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించినటువంటి ప్రదర్శనలు చాలా ఆలోచింపజేసే విధంగా ఉన్నాయి. విద్యార్థిని విద్యార్థులు పాఠశాల సిబ్బంది మరియు వారి యొక్క తల్లిదండ్రుల సమక్షంలో ప్రదర్శించిన తమ యొక్క ప్రదర్శనలను తిలకించి తల్లిదండ్రులు మరియు టీచర్లు వారిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఇటువంటి సైన్స్ దినోత్సవాలు పిల్లలను సైన్స్ పట్ల అభివృద్ధి పెంపొందించుకోవడానికి ఉపయోగపడతాయని చెప్పారు. మరియు ఇటువంటి విజ్ఞాన ప్రదర్శనలు మునుముందు మన పాఠశాలలో ఇంకా ప్రదర్శించాలని మరియు జిల్లా, రాష్ట్రాల్లో నిర్వహించే సైన్స్ ప్రదర్శనలకు విద్యార్థులను పంపించే విధంగా విద్యార్థులను ప్రోత్సహించాలని పాఠశాల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రదర్శనలను ప్రదర్శించిన విద్యార్థులను గుర్తించి రాఘవేంద్ర విద్యా సంస్థల అధినేత ఎర్ర చంద్రశేఖర్ వారికి బహుమతులు ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎర్ర సంపత్, డీన్ హేమలత షిండే, ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకుని మృతి

**ఎర్రుపాలెం,నవ భూమి,మార్చి 4 :** జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలోని ఆంజనేయ స్వామి ఆలయ ముఖ్య అర్చకులు ఉప్పల సుదర్శనశాస్త్రి (60) సోమవారం గుండెపోటుతో ఆకాల మృతి చెందారు. సోమవారం సాయంత్రం గుండెనొప్పి రాగా వైద్యం కోసం విజయవాడ వెళు తుండగా మార్గమధ్యంలోమృతిచెందినట్లుకుటుంబ సభ్యులు తెలిపారు. మృతదేహాన్ని ఇంటికి తీసుకురాగానే ఆలయసిబ్బంది ,అర్చకులు, గ్రామస్తులువచ్చి మృతదేహాన్నిచూసి దుఃఖపర్యంతం అయ్యారు.తన అక్క కుమారుడు మేనల్లుడు ఆలయంలో స్వామివారి నిత్యకళ్యాణం నిర్వహించే ముఖ్య అర్చకులు కురవి వెంకట సుబ్ర హ్మణ్య శాస్త్రి ఇటీవల మృతి చెందారు.ఆ బాధనుండి వారి కుటుంబం కోలుకోక ముందే మరల ఈ సంఘటన జరగటం కుటుంబ సభ్యులను దిగ్భ్రాంతులకు గురిచేసింది. ఆయనకు భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు.ఇద్దరు కుమారులు కూడా ఆలయంలోనే అర్చకులుగా పని చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కర్మకర్త ఉప్పల శ్రీరామ చంద్రమూర్తి, ఈవో కొత్తూరు జగన్మోహనరావు,ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ,జయదేవ శర్మ, మురళీమోహన్ శర్మ, విజయ దేవశర్మ, రాజకీయ ,గ్రామస్తులు పాల్గొని నివాళులర్పించారు

# బాల్య వివాహాలు గోడపత్రిక ఆవిష్కరించిన తహసీల్దార్ వరలక్ష్మి



**వీపనగండ్ల, మార్చి 5 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రంలోని తహశిల్దార్ కార్యాలయంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహ ల అవగాహన గురించి గోడ పత్రిక మండల తహశిల్దార్ వరలక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,, మండల పరిధిలోని గ్రామాల ప్రజలు తమ పిల్లలకు బాల్యవిహాలు చేయరాదని, ఒకవేళ బాల్యవివాహాలు చేస్తే చట్టరీత్యా నేరమని, తల్లిదండ్రులకు, ప్రోత్సహించిన వారికి బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 ప్రకారం శిక్ష పడుతుందని తెలిపారు. అత్యవసర సమయంలో బాలలకు సంబంధించిన ఎలాంటి సమస్యలకైనా చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098,112,100 కు సమాచారాన్ని ఇవ్వాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డి సి పి యు సిబ్బంది ఎం నరేందర్, తహశిల్దార్ కార్యాలయ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు



**వీపనగండ్ల, మార్చి 5 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గోవర్ధనగిరి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు విద్యార్థులు ఉపాధ్యాయులు జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా, వివిధ హెూదాలోని అధికారులుగా ఒకరోజు విధులు నిర్వహిస్తూ ఘనంగా స్వయం పరిపాలనా దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి నరసింహ మాట్లాడుతూ,,, ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని ఎంతోమంది మేధావులను తయారు చేసే వ్యక్తి ఉపాధ్యాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు దీపిక, భాను ప్రకాష్, ఉపాధ్యాయులు కురుమయ్య తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# పట్టణ పోలీసుల అదుపులో అంగన్వాడీ సిబ్బంది

**రామకృష్ణాపూర్-నవభూమి-** అంగన్వాడీ సిబ్బందిని పట్టణ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు.స్థానిక రాజీవ్ చౌక్, బి-జోన్ సెంటర్‌లో 11 మంది అంగన్వాడీ సిబ్బంది ప్రజాభవన్ ముట్టడికి కోసం




గుమిగూడి ప్రభుత్వ వ్యతిరేకంగా నినాదాలు చేస్తుండగా,వారి చర్యలు శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా ఉన్నందున ముందస్తు చర్యలో భాగంగా వారిని అదుపులోకి తీసుకున్నామని పట్టణ ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.వారిని స్టేషన్ తరలించి సెక్షన్ బిఎన్ఎస్-170 ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు

# దుర్గమ్మ ఉత్సవాలలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉంది -హనుమాన్ల తిరుపతిరెడ్డి

**రాయపర్తి మార్చి 4 (నవభూమి ):** రాయపర్తి మండలడా ఏకే తండా గ్రామంలో జరుగుతున్న దుర్గమ్మ ఉత్సవాల సందర్భంగా గ్రామస్తుల ఆహ్వానం మేరకు.. స్థానికులతో కలిసి ఉత్సవాలలో పాల్గొని,అమ్మవారికి శాస్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కలు చెల్లించుకున్న నియోజకవర్గ నాయకులు %ũ%తొర్రూర్ ఏఎంసీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి ఈ సందర్భంగా తొర్రూర్ ఏఎంసీ చైర్మన్ "హనుమాండ్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ. స్థానిక ప్రజలతో కలిసి అమ్మవారికి మొక్కలు చెల్లించుకోవడం సంతోషదాయకంగా ఉంది అని, నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారు తెలిపారు,ప్రజలకు ఏ సమస్యలు ఉన్నా నేరుగా ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు,పరిష్కరించుకోవాలని, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా నాయకులు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలోమాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డిలి,తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మండల యూత్ అధ్యక్షులు బొమ్మెర కళ్యాణ్ గౌడ్లిఎస్సీ సెల్ స్టేట్



కన్వీనర్ కందికట్ల రాజయ్య,మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్,మాజీ యూత్ మండల అధ్యక్షులు ఎండి మహమ్మద్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిర్రా మల్లయ్యలి,మండల ముఖ్య నాయకులు:- రెంటాల గోవర్ధన్ రెడ్డి,మాందాటి సుదర్శన్ రెడ్డి, చెవ్వ కాశీనాథం, మండల యూత్ నాయకులు:- చెడుపాక వెంకట్, మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు

# ఆభరణాలు చోరీ చేస్తున్న ఏడుగురి అరెస్టు



**పాపన్నపేట-నవభూమి:** వరుస దొంగతనాలకు పాల్పడుతూ మహిళల మెడలో ఉన్న బంగారు ఆభరణాలను దొంగిలించే ఏడుగురు నిధితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం పాపన్నపేట పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈనెల 3న రాత్రి పూట ఏడుపాయల దేవస్థానం పరిసరాలలో పాపన్నపేట పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా ఓ ఆటోలో అనుమానాస్పదంగా కూర్చున్న కొందరు వ్యక్తులను గమనించారు. అది గమనించిన నిందితులు పారిపోవడానికి యత్నించగా వెంటనే పోలీసులు వెంబడించి అదుపులోకి తీసుకుని విచారించారు. నేరం అంగీకరించిన నిందితులు ఏడుపాయల దేవస్థానం పరిసరాలలో భక్తులు నిద్రిస్తున్న సమయంలో సత్రాలలోకి వెళ్లి బంగారు ఆభరణాలు దొంగిలించామని తెలిపారు. దీంతో పాపన్నపేట పోలీసులు వారిని అరెస్టు చేసి ఐదు దొంగతనం కేసులను చేసినట్లు తెలిపారు. వీరి నుంచి మొత్తం కలిపి




121 గ్రాములున్న ఐదు బంగారు మంగళ సూత్రాలను మరియు చోరీలో ఉపయోగించిన ఆటోను కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. కాగా ఈ కేసులో అరెస్టయిన నిందితులు వడ్డే నాగయ్య రంగంపేట, మక్కని నవీన్ శివ్వంపేట, ఉప్పు సాయి కుమార్ శివ్వంపేట, మక్కని నరేష్ శివ్వంపేట, మక్కని పవన్ శివ్వంపేట, వడ్డే శ్రీకాంత్ శివ్వంపేట, వడ్డే నర్సింలు చిన్నఘనపూర్. వీరందరు సంగారెడ్డి రూరల్, హత్నూర, కౌడిపల్లి, కుల్చారం, శంకరం పేట, అల్లాదుర్గ్, కొండాపూర్, పుల్కల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో దాదాపు 13 కేసుల్లో నిందితులుగా ఉన్నారన్నారు. కేసును విజయవంతంగా చేదించినందుకు మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్, మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి, పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ మరియు సిసిఎస్, ఐటీ సెల్ పోలీసు బృందానికి జిల్లా ఎస్పీ అభినందనలు తెలియజేశారు. ప్రజల భద్రతే తమ ధ్యేయం అని, ఎవరైనా అనుమానంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఏడుపాయల దేవస్థానం వద్ద ఇటువంటి చోరీలు పునరావృతం కాకుండా స్థానికులు అనుమానితులను గుర్తించి పోలీసులకు సమాచారం ఇస్తే దోపిడీలు తగ్గుతాయన్నారు. ప్రజల సహకారంతో, అన్ని సకల సమన్వయంతో ఏడుపాయల జాతరను విజయవంతం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ప్రసన్నకుమార్, సిఐ రాజశేఖర్ రెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి, ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, సిసిఎస్ బృందం, ఐటీ సెల్ బృందం తదితరులు పాల్గొన్నారు

# స్వామి వివేకానంద విగ్రహ స్థాపనకు హామీ ఇచ్చిన పరుపాటి

■ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి మార్చి 4 (నవభూమి):** రాయపర్తి మండలం కాట్రపల్లిలిగ్రామంలో స్థానిక వివేకానంద యూత్ అసోసియేషన్ వినతి మేరకు వారు నూతనంగా ఏర్పాటు చేస్తున్న వివేకానంద విగ్రహం కావాలని కోరగా వెంటనే స్పందించి వారి వినతి మేరకు విగ్రహాన్న ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తా అని హామీ ఇచ్చి, ఈ రోజు కొబ్బరికాయ కోట్టి, ముగ్గు పోసి పనులను



ప్రారంభించిన.

**ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పరుపటి శ్రీనివాస్ రెడ్డి**

ఈ కార్యక్రమం లో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు లిసురేందర్ రాథోడ్ నాయక్, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, గజావెల్లి ప్రసాద్, చందు రామ్ యూసఫ్ స్థానిక వివేకానంద యూత్ అసోసియేషన్ కమిటీ నాయకులు శ్రీనివాస్, ముప్పిడి మహేష్, బోనగిరి సతీష్, తదితరులు పాల్గొన్నారు

# మహిళలకు ఆటల పోటీలు





**రామగిరి మార్చి 04 నవభూమి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలోని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో లేడీస్ క్లబ్ సభ్యులకు మంగళవారం స్థానిక సి.ఎన్.సి.ఓ.ఏ. క్లబ్ నందు నిర్వహించిన వివిధ ఆటల పోటీలను రామగుండం-3 ఏరియా సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొనడం చాలా సంతోషమని, గత కొద్ది సంవత్సరాలుగా సింగరేణి సంస్థ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తుందన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలకు ఈ నెల 8 వ తేదీన స్థానిక కమ్యూనిటీ హాల్ నందు నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో బహుమతులు అందజేయబడునని తెలియజేశారు. ఈ వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పర్సనల్ మేనేజర్ గుర్రం శ్రీహరి, నిర్వాహకులు సుధాకర్, నాగరాజు, లేడీస్ క్లబ్ సభ్యులు హరిణి, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల పంపిణీ

### - నిజమైన పేదలను గుర్తించి సహాయం చేయడం గొప్ప విషయం - కోదాటి రాము లావణ్య

**రామగిరి మార్చి 04 నవభూమి:** అర్జీ-2 ఏరియాలోని ఓసీపీ-3 లో ఈపి ఆపరేటర్ గా పనిచేస్తున్న కోదాటి రాము లావణ్య వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని కల్వచర్ల గ్రామం గోకుల్ నగర్ లో నివాసం ఉంటున్న ఒక నిరుపేద మహిళకు ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేయడం జరిగింది. అనంతరం కొదాటి రాము లావణ్య మాట్లాడుతూ నెలకు రూ.వంద - ఆపదలో అండ అనే స్ఫూర్తితో నిర్వహిస్తున్న సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగస్వామ్యం కావడం చాలా సంతోషంగా ఉందని, నిజమైన పేదలను గుర్తించి వారికి సహాయం చేయడం చాలా గొప్ప విషయమని, మా పెళ్లి రోజు ఒక మంచి జ్ఞాపకం గా మార్చుకోవడానికి కృషి చేసిన సింగరేణి యువ బలగం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, సింగరేణి యువ బలగం సభ్యులు బుడిగే క్రాంతి, మేకల మారుతి యాదవ్, మండ సురేష్, గండి శ్రీనివాస్, మర్రి ఓదెలు, బాబు జోసెఫ్, సమ్మయ్య యాదవ్, కొమాకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మైలారం క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతి ప్రధానం చేసిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి





**రాయపర్తి మార్చ్3 (నవభూమి ):** రాయపర్తి మండలం మైలారం గ్రామం లో గత 20 రోజుల నుండి టోర్నమెంట్ విజయవంతంగా పూర్తి చేసులోని ఈ రోజు ఫైనల్ మ్యాచ్ జరిగి గెలిచినా టీమ్ లకు బహుమతిలు ప్రదానం చేసిన. ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి బహుమతిల దాతలు లేతకుల రంగా రెడ్డి, దశమత్త రామ్ రెడ్డి, కోలా నాగరాజ్ గౌడ్ ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు, మేనేజ్మెంట్ కమిటీ నాయకులు ఊళ్లేంగాల శ్రీనివాస్, గౌతమ్ రెడ్డి, గబ్బేట ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## యువ నాయకుడు మడుగు ప్రవీణ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

### వేసవిలో నిరంతరాయంగా కొనసాగనున్న ఉచిత మజ్జిగ, వయసు చిన్న మనసు మిన్న, ఇప్పటికే పలు కుటుంబాలకు ఆర్థిక సహాయ సహకారాలు, వేసవిలో చల్లదనం కోసం మంచి నిర్ణయం అన్ని వర్గాల ప్రజల నుంచి అనూహ్య స్పందన



**జన్నారం,నవభూమి :-** వేసవిలో చల్లదనం కోసం యువ నాయకులు ముడుగు ప్రవీణ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ పంపిణీ ప్రారంభించారు. రోజురోజుకు పెరుగుతున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని చల్లదనం కోసం ప్రజల వేసవి తాపాన్ని తీర్చేందుకు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. వేసవిలో నిరంతరాయంగా కొనసాగుతుందని తెలిపారు. ఏర్పాటు చేసిన ఉచిత మజ్జిగ కార్యక్రమానికి ప్రజల నుంచి విషెస స్పందన లభిస్తుంది. యువ నాయకుడు ప్రవీణ్ ఇప్పటికే ఎంతోమందికి పలు ఆర్థిక సహాయ సహకారాలు అందజేశారు. ఇప్పుడు ఉచితం మజ్జిగా పంపిణీ ఏర్పాటు చేయడం పట్ల అన్ని వర్గాల ప్రజల నుంచి మన్ననలు పొందుతున్నారు. మజ్జిగ పంపిణీ ఆలోచన రావడమే ఎంత గొప్ప కార్యక్రమమని భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నారు.




# ఆడపిల్ల పెళ్లికి బియ్యం అందజేత



**చేగుంట మార్చ్ 5 నవభూమి-**చేగుంట మండల కేంద్రానికి చెందిన చాకలి మణెమ్మ యాదగిరిల కూతురు సౌజన్య వివాహం కోసం ప్రముఖ సంఘ సేవకులు వాసవి క్లబ్ జాన్ చైర్మన్ అయిత పరం జ్యోతి 50 కిలోల బియ్యము, చీర అందజేశారు. ఈ కార్యక్రమంలో అయిత సంధ్యారాణి పరంజ్యోతి, సొసైటీ డైరెక్టర్ రఘురాములు, రేఖంధర్ బాబురావు, మాజీ వార్డ్ మెంబర్ కట్టా శ్రీనివాస్, అయిత విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## స్వయం పరిపాలన దినోత్సవం



**చేగుంట మార్చ్ 5 నవభూమి-** చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులుగా ధ్రువన్, కలెక్టర్ గా శివకుమార్ డిప్యూటీ కలెక్టర్ గా సాయి మనీష్,డీ ఇ ఓ గా వరుణ్, ఎంపీడీవోగా అసిఫ్,ఎంఈఓ గా అక్షయ, ఉపాధ్యాయులుగా సాదియా, సూర్య కళ,ఇందు శ్రీ భావన భార్గవి, భవాని విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నీరజ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రఘుపతి,రాజేశ్వర్ సుధాకర్ రెడ్డి, సురేందర్, చల్లా లక్ష్మణ్, మనోహర్ రావు, వెంకటేష్,శారద, రాధా, రమా, రమాదేవి, రేఖా తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ యువ నాయకులు శ్రీకాంత్

**చేగుంట మార్చ్ 4 నవభూమి-** మెదక్ జిల్లా చేగుంట మండల గొల్లపల్లి గ్రామానికి చెందిన లిచెంది కృష్ణ మరణించిన విషయంలి తెలుసుకొని లిదుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్ వారి కుటుంబానికి 5000 ఆర్థిక సహాయం అందించారులి. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ట్రేజరర్ బాల్ రెడ్డి సెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ గ్రామ నాయకులు భిక్షపతి వెంకట్ రెడ్డి, శ్రీను, గణేష్ , చెంది లక్ష్మణ్ , చెంది రామ్ , వెంకటేష్ ,సాయికుమార్ , తదితరులు పాల్గొన్నారు.

